తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
సోమవారం
16 మార్చి 2026
పేజీలు : 8



## బీటీ,రోడ్డు పనులను పరిశీలించిన ఎమ్మెల్యే విజయరమణా రావు

**సుల్తానాబాద్,మార్చి 15(జనంసాక్షి) :** మార్కండేయ కాలనీకి వెళ్లే బీటీ రోడ్డు నిర్మాణ పనులను మూలమలుపు వద్ద ప్రమాదకరంగా ఉన్న విషయాన్ని,ఎమ్మెల్యే విజయ రమణారావు కు,స్థానిక కౌన్సిలర్ చింతల రాజు తెలుపగా వెంటనే స్పందించిన శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు,బీటీ రోడ్డును ఆదివారం పరిశీలించి, ప్రమాదకరంగా ఉన్న అటువంటి రోడ్డును సరి అయిన క్రమంలో నిర్మించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్,మార్కెట్ కమిటీ చైర్మన్ మిను పాల ప్రకాష్ రావు ముని్సపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ మాజీ సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్,ఊట్ల వరప్రసాద్,సాయిరి మహేందర్,దన్నాయక్ దామోదర్ రావు,పళ్ళ మురళీధర్,గాదాసు రవి, అబ్బయ్య గౌఢ్ ,ఈర్ల శేఖర్ ,చిలుక రాజేశం,బత్తుల దామోదర్, కోట సమ్మయ్య,అసంపల్లి కనకయ్య, బోదాస్ పోచయ్య,పర్వతం దేవయ్య,చెన్నూరు రవి,పల్లె వంశీ పాల్గొన్నారు.

### వాకర్స్ ఆధ్వర్యంలో,బిరుదురాధాకృష్ణ కు ఘ న సన్మానం

**సుల్తానాబాద్,మార్చి 15 (జనంసాక్షి) :**



నూతనంగా మున్సిపల్ చైర్పర్సన్ గా ఎన్నికైన బిరుదు రాధాకృష్ణను, వైస్ చైర్ పర్సన్ అంతటి పుష్పలత కౌన్సిలర్లను వాకర్స్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా సన్మానించారు.నూతనంగా ఎన్నికైన కౌన్సిలర్లను సన్మానించారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు తొర్రికొండ ప్రభాకర్,ఈర్ల స్వరూప,శేఖర్,అమీర్ శెట్టి శ్రావణి,రాకేష్ తో పాటు వాకర్ పాల్గొన్నారు.

### నిత్యావసర సరకుల పంపిణీ

**సుల్తానాబాద్,మార్చి 15(జనంసాక్షి) :**



గర్రెపల్లి గ్రామంలో ప్రజా పాలన–ప్రగతి నివేదిక కార్యక్రమంలో భాగంగా మల్టీపర్పస్ వర్కర్లకి నిత్యవసర సరుకులు పంపిణీ చేసి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో పెద్దపెల్లి ఇంచార్జ్ జిల్లా పంచాయతీ అధికారి దేవకీ దేవి సర్పంచ్ వీరగోని రమేష్ ,ఉప సర్పంచ్ బోగిరి నవీన్, వార్డు సభ్యులు సభ్యురాలు గ్రామ ప్రజలు నాయకులు పంచాయతీ కార్యదర్శి కొండ శ్రీధర్, కారోబార్ వెంకటేష్ గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తుల స్వీకరణలో మార్పులు కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 15 (జనంసాక్షి):**



ప్రజావాణి దరఖాస్తుల స్వీకరణ లో మార్పులు చేసినట్లు జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జనాభా గణన 2027 సందర్భంగా అధికారులకు శిక్షణ కార్యక్రమాల నిర్వహణ సందర్భంగా సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి సంబంధించి దరఖాస్తుల స్వీకరణ విధానంలో మార్పులు చేసినట్లు జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు. సోమవారం ప్రజావాణి కి సంబంధించిన దరఖాస్తులను కలెక్టరేట్ లోని 25 నెంబర్ గదిలో స్వీకరించడం జరుగుతుందని పేర్కొన్నారు.



## పారిశుధ్య కార్మికులకు సన్మానం

**పెద్దపల్లి,మార్చి 15(జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న 99 రోజుల కార్యక్రమంలో భాగంగా మండలంలోని కొత్తపల్లి గ్రామంలో సర్పంచ్ పేర్క రిబ్కా సంతోష్ ఆధ్వర్యంలో పారిశుధ్య కార్మికులకు శాలువ కప్పి సన్మానం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పారిశుధ్య కార్మికుల సేవలను ప్రతి ఒక్కరు గుర్తించాలని, ప్రజారోగ్య పరిరక్షణలో వారి కృషి అభినందనీయమని అన్నారు.గ్రామంలో పరిశుభ్రంగా ఉంచడంలో పారిశుధ్య కార్మికుల పాత్ర అత్యంత కీలకమని తెలిపారు.ఈ కార్యక్రమంలో కార్యదర్శి సురేందర్ రావు ఉప సర్పంచ్ శిలారపు శ్రీనివాస్,వార్డు సభ్యులు మెట్టు రాజేందర్,పేర్క రాజేందర్, కలవేన సతీష్,సురంపల్లి అజయ్, తాటిపాముల స్వరూప నర్సయ్య,కనుకుంట్ల లక్ష్మీ మల్లయ్య,కారోబార్ శ్రీనివాస్ సిబ్బంది ఇజ్రాయిల్,కనకయ్య,రాజయ్య,కొమురయ్య,స్వరూప తదితరులు ఉన్నారు.



## శాస్త్రి నగర్ లో ఘనంగా పోచమ్మ బోనాలు

**సుల్తానాబాద్,మార్చి 15(జనంసాక్షి) :** మున్సిపల్ పరిధిలోని,శాస్త్రి నగర్లో పోచమ్మ బోనాలు వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు.వేడుకల్లో మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ ముఖ్యఅతిథిగా హాజరై పాల్గొన్నారు.సుల్తానాబాద్ మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా చైర్మన్ బిరుదు రాధాకృష్ణ మాట్లాడుతూ ప్రజలు ఆనందంగా, భక్తి శ్రద్ధలతో బోనాల పండుగను జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. పోచమ్మ తల్లి ఆశీస్సులతో ప్రాంత ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ శంకరమ్మ,స్థానిక నాయకులు,మహిళలు,యువకులు కాలనీ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.భక్తులు అమ్మవారికి బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## ఘనంగా రేణుక ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్టాపన

**పెద్దపల్లి,మార్చి 15(జనంసాక్షి) :** కమాన్పూర్ మండలం పెంచికల్ పేట్ గ్రామంలో నూతనంగా నిర్మించిన రేణుక ఎల్లమ్మ ఆలయ విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించారు.అరవింద్ శర్మ అర్చకుల బృందం మంత్రోచ్ఛాల మధ్య, డబ్బు చప్పులతో సింగరేణి కాలరీస్ రెస్క్యూ టీమ్ సహకారంతో విగ్రహ ప్రతిష్టాపన విజయవంతంగా జరిగింది. ఉదయం 7 గంటల 30 నిమిషాలకు సరైన ముహూర్తంలో అమ్మవారి యంత్ర ప్రతిష్టాపన జరిగింది. అనంతరం ఆలయంలో అమ్మవారి దృష్టి ప్రతిష్ట, కళ్యాణం, గోపూజ, ఇతర పూజ కార్యక్రమాలు నిర్వహించారు.గౌడ సంఘం సభ్యుల ఆధ్వర్యంలో రేణుక ఎల్లమ్మ ఆలయ నిర్మాణానికి ఎంతో శ్రమించి, ముందుండి సభ్యుల సమన్వయంతో కృషి చేసిన అధ్యక్షులు



బైరి అంజయ్య గౌడ్ ను ఘనంగా సన్మానించి వారి గృహం నుండి డబ్బు చప్పుళ్ల మధ్య ఆలయం వద్దకు తీసుకువచ్చారు. ఆలయ నిర్మాణానికి కృషి చేసిన పలువురు దాతలకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. దాత లంద రికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. వ్యాళ్ల హరీష్ రెడ్డి సహకారంతో అన్న ప్రసాదం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పల్లె మాధవి నారాయణ యాదవ్, శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ చైర్మన్ కొండిల్ల రామచంద్రం, మాజీ సర్పంచ్ కొండ వెంకటేష్,మాజీ కార్పొరేటర్ స్టాలిన్ గౌడ్,ఆరెల్లి రామస్వామి, కోమటి సాయి, మెడగోని సదానందం,ఆకనిపల్లి సుధాకర్, ప్రభాకర్, నరసయ్య, వెంకటేష్, అంజయ్య, గౌడ సంఘం సభ్యులు, సింగరేణి రెస్క్యూ సిబ్బంది,గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

## పట్టణ స్వచ్ఛత కోసం నిరంతరం శ్రమిస్తున్న కార్మికులు

### మున్సిపల్ చైర్మెన్ కట్కం రవీందర్



**జనం సాక్షి రాయికల్ :**పారిశుద్ధ్య కార్మికులు పట్టణ స్వచ్ఛత కోసం నిరంతరం శ్రమిస్తున్నారని మున్సిపల్ ఛైర్మెన్ కట్కం రవీందర్ అన్నారు.తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన 'ప్రజాపాలప్రగతి ప్రణాళిక' 99 రోజుల కార్యాచరణ లో భాగంగా ఆదివారం రాయికల్ పట్టణంలో గాంధీ చౌక్ ప్రాంతంలో రోడ్లు శుభ్రపరచి ప్లాస్టిక్ నివారణ పై అవగాహన కల్పించారు. అనంతరం మున్సిపల్ కార్యాలయంలో పారిశుద్ధ్య కార్మికులకు వ్యక్తిగత రక్షణ పరికరాలు పంపిణీ చేసి,ఏర్పాటు చేసిన వైద్య శిబిరంలో షుగర్, బీపీ పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో కీలక పాత్ర పోషిస్తున్న పారిశుద్ధ్య సిబ్బందికి ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని వినియోగం చేసుకోవాలని అన్నారు.పారిశుద్ధ్య కార్మికులు పట్టణ స్వచ్ఛత కోసం నిరంతరం శ్రమిస్తున్నారని, వారి ఆరోగ్యం,భద్రతకు ప్రాధాన్యత ఇవ్వడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. పని ప్రదేశంలో పారిశుద్ధ్య కార్మికులకు భౌతిక గాయాలు, ఇన్ఫెక్షన్ల బారిన పడకుండా అందించిన "వ్యక్తిగత రక్షణ పరికరాలు" భద్రత కల్పిస్తాయని వాటిని వినియోగించుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కీర్తి నాగరాజు,వైస్ చైర్మన్ తురగ సౌజన్య,కౌన్సిలర్ పుర్రె శ్రీధర్ ,రాకేష్,వైద్యులు డాక్టర్ అనిల్,మేనేజర్ వెంకటి,నాయకులు తురగ శ్రీధర్,మచ్చ శేఖర్, తోపారపు సురేష్,వేముల రాము, వార్డు అధికారులు ప్రత్యూష, వైద్య సిబ్బంది సంతోష్, రమ,వరలక్ష్మి, మెప్మా సిబ్బంది ,పారిశుద్ధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## ఓగులాపూర్‌లో ఘనంగా పోచమ్మ

### సల్లంగా సూడో పోచమ్మ తల్లో అంటూ ప్రత్యేక పూజలు



**చిగురుమామిడి మార్చి 15(జనంసాక్షి):**సల్లంగా సూడో పోచమ్మ తల్లో అంటూ కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం ఓగులాపూర్ గ్రామస్తులు పోచమ్మ తల్లికి పెద్ద ఎత్తున బోనాలు కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రతి గడప నుండి మహిళలు నెత్తిన బోనం పెట్టుకొని డప్పు చప్పుల్ల శివసత్తుల పూనకాల మధ్య గ్రామంలోని పోచమ్మ ఆలయానికి చేరుకొని నైవేద్యం సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.పోచమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని,గొడ్డు గోదా సల్లంగా ఉండాలని అమ్మవారిని వేడుకున్నారు.పోచమ్మ తల్లి ఆలయం ముందు పట్నం వేసి, కానుకలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.ఓగులాపూర్ గ్రామ ప్రజలంతా ఐక్యతతో భవిష్యత్తులో మరింత పెద్ద ఎత్తున నిర్వహిస్తామని చెప్పారు.మండుటెండను సైతం లెక్కచేయకుండా వివిధ ప్రాంతాల నుండి పిల్లలతో సైతం వచ్చి కుటుంబ సభ్యులతో కలిసి బోనాల కార్యక్రమంలో సంతోషంగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గడ్డం రమాదేవి శ్రీనివాస్ రెడ్డి,వార్డు సభ్యులు బద్దం సంతోష్ రెడ్డి,గ్రామస్తులు బద్దం మాధవ రెడ్డి,బద్దం మల్లారెడ్డి,బద్దం సుధాకర్ రెడ్డి, బద్దం అనంత రెడ్డి, బద్దం రమణారెడ్డి,బద్దం నారాయణ రెడ్డి,ముస్కు మాధవరెడ్డి,ముస్కు ఎల్లారెడ్డి,ముస్కు మహేందర్ రెడ్డి,ముస్కు తిరుపతి రెడ్డి,ముస్కు మహిపాల్ రెడ్డి,ముస్కు వెంకట్ రెడ్డి,ముస్కు లచ్చి రెడ్డి,కళ్లెం లచ్చి రెడ్డి,కళ్లెం గంగారెడ్డి,బద్దం కొండల్ రెడ్డి,ప్రభాకర్ రెడ్డి,బొబ్బల తిరుపతి రెడ్డి,ఇల్లందుల రాజయ్య,బద్దం శ్రీనివాస్ రెడ్డి,ఎలేటి శ్రీపాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ అంతరాయాల నివారణకు ఎమర్జెన్సీ రీస్టోరేషన్ టీమ్ వాహనాలు: ఎస్ఈ వెల్లడి



**కరీంనగర్ క్రైమ్ మార్చి 15 ( జనం సాక్షి )**ప్రకృతి విపత్తులైన భారీ వర్షాలు, ఈదురు గాలులు, సాంకేతిక కారణాల వల్ల విద్యుత్ సరఫరాలో ఏర్పడే అంతరాయాలను తగ్గించి వినియోగదారులకు త్వరితగతిన సేవలు అందించేందుకు కరీంనగర్ సర్కిల్ పరిధిలో ప్రత్యేక చర్యలు చేపట్టామని వి.గంగాధర్ సూపెరింటెండింగ్ ఇంజనీర్ తెలిపారు. ఈ మేరకు సర్కిల్ పరిధిలో నాలుగు ఇఖీ (ఇవవతీణవనిఞఎ ఖీవబబినీతీజీబితినీని ౧వజీఎ ఎమర్జెన్సీ రీస్టోరేషన్ టీమ్) వాహ నాలను, టీం ను కూడా వినియోగిస్తున్నామని వెల్లడించారు. అదేవిధం గా సబ్‌డివిజన్ స్థాయిలో ఒక్కో వాహనాలను సిద్ధంగా ఉంచి అత్యవసర పరిస్థితుల్లో వినియోగిస్తున్నామని పేర్కొన్నారు. ఈ వాహనాల్లో విద్యుత్ లైన్ల మరమ్మత్తులకు అవసరమైన కండక్టర్లు, ఇన్సులేటర్లు, కేబుల్స్, టూల్స్ తదితర మెటీరియల్ ముందుగానే అందుబాటులో ఏర్పాటు చేసుకొని ,వాహనాలకు ఉఖఖీ ఏర్పాటు చేయడంతో సమస్య ఏర్పడిన ప్రాంతానికి బృందాన్ని వెంటనే పంపించి వేగంగా సమస్యను పరిష్కరిస్తున్నామని వివరించారు.ఈ ఎమర్జెన్సీ రీస్టోరేషన్ టీమ్ వాహనాల ద్వారా హఠాత్తుగా సంభవించే సమస్యలను పరిష్కరించ డంలోఎంతగానో దోహదపడుతూన్నాయని చెప్పారు . ఈఆర్టీ వాహనాల పై సమస్యలకైనా 1912 నంబర్ లో సంప్రదిచాలి అని కోరారు , 24/7 ఈ టోల్ ఫ్రీ నంబర్ పనిచేస్తుందని వివరించారు.

## పారిశుధ్య కార్మికులకు సన్మానం

### పారిశుధ్య కార్మికులకు వైద్య పరీక్షలు నిర్వహణ




**శంకరపట్నం మార్చి15 (జనంసాక్షి):**శంకరపట్నం మండలం గ్రామంలో గోదారి రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గ్రామ పంచాయతీ మల్టీ పర్పస్ వర్కర్లకు ఆదివారం ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శంకరపట్నం మండల పరిషత్ అధికారి కే. ప్రభాకర్ హాజరై మాట్లాడుతూ...గ్రామాల అభివృద్ధి, పరిశుభ్రత పరిరక్షణలో పరిశుద్ధ కార్మికుల పాత్ర ఎంతో కీలకమని కొనియాడారు. గ్రామాలను పరిశుభ్రంగా ఉంచడంలో వారు చేస్తున్న సేవలు ప్రశంసనీయమని ఆయన అన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ గోదారి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ గ్రామ పరిశుభ్రత కోసం నిరంతరం శ్రమిస్తున్న పరిశుద్ధ కార్మికుల సేవలను గుర్తిస్తూ వారిని సన్మానించడం ఆనందంగా ఉందన్నారు. ప్రభుత్వం చేపడుతున్న ప్రజాపాలన ? ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలను గ్రామస్థుల సహకారంతో విజయవంతం చేస్తామని తెలిపారు. గ్రామంలో పరిశుభ్రత, ఆరోగ్య పరిరక్షణకు గ్రామపంచాయతీ ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇస్తుందని పేర్కొన్నారు.అనంతరం మండల వైద్యాధికారి డా.గొట్టె శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో పరిశుద్ధ కార్మికులకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు. వారికి ఆరోగ్య సంరక్షణ, ఆహారపు అలవాట్లు, వ్యక్తిగత పరిశుభ్రత, పనిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు మహమ్మద్ మెయిన్, శ్రీనివాస్, కల్లూరి పోచయ్య, రజిత, విజయ, వనిత, సాత్విక, పంచాయతీ కార్యదర్శి దురిశెట్టి నర్సయ్య, మెడికల్ సూపర్వైజర్ సీహెచ్ అనిల్ కుమార్, ఏఎన్ఎం శ్రీవాణి, ఆశా కార్యకర్తలు సుజాత, కోమల, అంగన్వాడీ టీచర్ ఆరేపల్లి సుమలత, గ్రామ పంచాయతీ సిబ్బంది గ్రామస్థులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ కార్మికులకు వైద్య శిబిరం

### శానిటైజర్ పంపిణీ



**గంభీరావుపేట మార్చి 15 (జనం సాక్షి);**రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా గంభీరావుపేట మండలంలోని వివిధ గ్రామ పంచాయతీ లో ఆదివారం రోజున పారిశుద్ధ కార్మికులకు మెగా హెల్త్ క్యాంపు నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో పరిశుద్ధ కార్మికులకు బిపి, షుగరు, వివిధ రకాల టెస్టులు చేసి వారికి మందులు పంపిణీ చేశారు. వివిధ గ్రామపంచాయతీ సర్పంచులు పారిశుద్ధ కార్మికులకు శానిటైజరీ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఉమ్మారెడ్డి విమల ఎంపీ ఓ సుధాకర్ పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ ఉప సర్పంచ్ కాపరవేణి భాస్కర్, ఏఎన్ఎం రాణి, ఆశ వర్కర్ దేవలక్ష్మి, జ్యోతి,సుమలత, వార్డు సభ్యులు శంకర్ దేవయ్య అంజయ్య రాములు శ్రీను పంతం లక్ష్మి ఆరుట్ల లక్ష్మి దొమ్మాట వెన్నెల, తో పాటు వైద్య సిబ్బందిపారిశుద్ధ కార్మికులు గ్రామస్తులు పాల్గొన్నారు.

### గ్రామంలో ఉచిత మెగా వైద్య శిబిరం విజయవంతం

**ముత్తారం మార్చి 15(జనంసాక్షి)** ముత్తారం మండలం అడవిశ్రీరాంపూర్ గ్రామంలో ఆదివారం కరీంనగర్ కీయా హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు.ఉచిత వైద్య శిబిర కార్యక్రమాన్ని స్థానిక సర్పంచ్ అన్నపూర్ణ ఉపేందర్ శిబిరాన్ని ప్రారంభించారు.కీయా హాస్పిటల్ వైద్యులు డాక్టర్ కీర్తన, రాజేంద్రప్రసాద్, రవీంధ్ర చారి,సిబ్బంది కలిసి 500మందికి వివిధ రకాల వైద్యపరీక్షలు చేసి వారికి అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేశారు.అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న వారికి సూచన చర్యలను వివరించారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసిన కీయా హాస్పిటల్ వైద్య బృందానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.రాబోయే రోజుల్లో మరిన్ని వైద్య శిబిరాలు గ్రామంలో నిర్వహించి ప్రజల ఆరోగ్య సమస్యలు తీర్చాలని ఆమె కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజి,ఉపసర్పంచ్ హరిత తిరుపతి,తోపాటు వార్డు సభ్యులు కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామస్తులు రైతులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



### గ్రామపంచాయతీ సిబ్బందికి వైద్య పరీక్షలతో పాటు సన్మాన చేసిన సర్పంచ్ చిగురు నరేష్

**ముస్తాబాద్ మార్చి 15 (జనం సాక్షి)**ముస్తాబాద్ మండలం బందనకల్ గ్రామంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా గ్రామ సిబ్బందికి సన్మాన కార్యక్రమం వారి ఆరోగ్యరీత్యా ఆరోగ్య చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో సర్పంచ్ చిగురు నరేష్ కార్యదర్శి, నవ్య , ఏఎన్ఎం ప్రమీల , వార్డు మెంబర్లు .గ్రామ సిబ్బంది బాగుంటేనే గ్రామం బాగుంటుంది వారు చేసే పని పరిపూర్ణంగా ఉంటే సర్పంచ్ వార్డ్ మెంబర్లు సంపూర్ణంగా పనిచేయగలరు వీరందరి కృషితో గ్రామం ఉత్తమ గ్రామంగా తీర్చిదిద్దుకునే అవకాశం కూడా కలుగుతుంది కాబట్టి గ్రామ సిబ్బంది ఆరోగ్యంగా ఉండాలని వారి సేవలు గ్రామ ప్రజలకు ఎల్లవేళలా అందాలని మనస్ఫూ ర్తిగా కోరుకుంటూ చిగురు నరేష్ గ్రామ సర్పంచ్ బదనకల్



# ఘనంగా కాన్సిరాం జయంతి



**చొప్పదండి, మార్చి 15 (జనం సాక్షి):**ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం చొప్పదండి పట్టణ శాఖ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద కాన్షీరామ్ 92వ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన చొప్పదండి మున్సిపల్ చైర్మన్ వడ్లూరి సరిత – శ్రీనివాస్ , వైస్ ఛైర్మన్ పెరుమాండ్ల మానస – గంగయ్య లు కాన్సిరాం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారుమాట్లాడుతూ జ్యోతిరావు పూలే, పెరియరు, చత్రపతి సాహు మహారాజ్, నారాయణ గురు స్వామి, అంబేద్కర్ ల ప్రబోధాలతో పేదల రాజ్యం కోసం బయలుదేరిన యోధుడని కొనియాడారు.ఎస్సీ ఎస్టీ బీసీల ఐక్యతే బహుజన రాజ్యాధికారానికి మార్గామనీ విశ్వసించి కాన్సిరాం బహుజన్ సమాజ్ పార్టీని 1984 ఏప్రిల్ 14 రోజున స్థాపించారని పేర్కొన్నారు.1996వ సంవత్సరం నాటికి జాతీయ పార్టీగా ఎదిగి బహుజన రాజ్యానికి దిక్సూచిగా నిలిచిందని పేర్కొన్నారు.కాన్సిరాం కులాన్ని నిర్మూలిద్దాం– బహుజన రాజ్యాన్ని స్థాపితం నినాదంతో దేశ రాజకీయాలలో సరికొత్త నినాదానికి తెర లేపారని పేర్కొన్నారు. తన ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలనిఅన్నారు.కార్యక్రమంలో కౌన్సిలర్లువడ్లూరి అనూష – శ్యామ్ సుందర్ , రాజేందర్ రెడ్డి , గుర్రం సుజిత రెడ్డి, అంబేద్కర్ యువజన సంఘంమండల అధ్యక్షులు కదారి గంగరాజు , మండల ప్రధాన కార్యదర్శి కళ్లేపెల్లి అరవింద్ , ఉద్యోగులు మాచర్ల దినకర్ , కొత్తూరి సుధాకర్ ,అంజయ్య గారు,రిటైడ్ ఉద్యోగులు ఎనగందుల రాజయ్య ,మాజీ పట్టణ అధ్యక్షులు పెద్దెల్లి శ్రీనివాస్ గారు, కొలపురి ప్రభాకర్, కొత్తూరి అశోక్, కొత్తూరి శ్రీనివాస్,గుడిసెల శ్రీకాంత్ , పెద్దెల్లి అనిల్,దీకొండ హరీష్, కదారి హరీష్,అనంతుల నరేష్, కదారి సాయి, పులిపాక సాయి, కదారి సాయి తదితరులు పాల్గొన్నారు.

## బీడీ కార్మికుల జీవన భృతి పై అసెంబ్లీలో చర్చించాలి,తగిన బడ్జెట్ కెంటాయించాలి

## సిద్ధిరాములు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 15 (జనం సాక్షి)**తెలంగాణ బహుళ జన బీడీ కార్మిక సంఘం బిఎల్ టీయూ రాష్ట్ర అధ్యక్షులు, యస్, సిద్దిరాములు డిమాండ్.తెలంగాణ రాష్ట్రములోని బీడీ పరిశ్రమ లో పనిచేయు బీడీ కార్మికులు,కు కాంగ్రెస్ ప్రభుత్వం గత అసెంబ్లీ ఎన్నికలలో ఎలాంటి షరతు లేకుండా 4016 రూ,ల,జీవన భృతి ఇస్తామని, 2014సం, ఫిబ్రవరి,28,కటాప్ తేదీని తోలగిస్తామని,బీడీ కార్మికుల ఓట్లు వేసుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం రెండు సంవత్సరాలు దాటిన నేటికీ బీడీ కార్మికుల కు ఇచ్చిన హామీ నేటికీ అమలు చేయలేదని సిద్ధ రాములు అన్నారు, ఇప్పటికైనా నెలకు రూ.4016, జీవన భృతి అమలు చేయడానికి రాష్ట్ర బడ్జెట్లో తగిన బడ్జెట్ కేటాయింపులు చేయాలనే విజ్ఞప్తి చేశారు.తెలంగాణ రాష్ట్రంలోని బీడీ పరిశ్రమలో పనిచేస్తున్న అన్ని రంగాల కార్మికులకు బీడీ కార్మికులు, ప్రస్తుతం తీవ్ర ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. బీడీ పరిశ్రమలో పనులు గణనీయంగా తగ్గిపోవడం, కేంద్ర ప్రభుత్వం విధిస్తున్న పలు ఆంక్షల కారణంగా కార్మికులకు నెలలో తగినంత పని దొరకడం లేదు. చాలామంది కార్మికులకు నెలలో 10 రోజులు కూడా పని దొరకని పరిస్థితి ఏర్పడింది. దీని వల్ల వారి కుటుంబాలు జీవనోపాధి కోసం తీవ్ర ఇబ్బందులు పడుతూ, అర్థాకలితో జీవించే పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ నేపథ్యంలో గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ బీడీ కార్మికులకు నెలకు రూ.4016, జీవన భృతి అందిస్తామని ఇచ్చిన హామీ కార్మికుల్లో ఎంతో ఆశను కలిగించింది. ఆ హామీ ప్రకారం ఈ అసెంబ్లీ



సమావేశాల్లో రాష్ట్ర బడ్జెట్లో తగిన నిధులు కేటాయించి, పిఎఫ్ నంబరు ఉన్న ప్రతి బీడీ కార్మికులు.ఎలాంటి షరతులు లేకుండా నెలకు రూ.4016 జీవన భృతి అందించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు.అలాగే గత బీఆర్ఎస్ ప్రభుత్వం విధించిన 2014 కటాఫ్ తేదీని రద్దు చేసి, అర్హులైన ప్రతి బీడీ పరిశ్రమలో వివిధ రంగాలలో పనిచేయుచున్న కార్మికులకు ఎటువంటి షరతులు లేకుండా ఈ పథకం వర్తించేలా చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాము. తెలంగాణ రాష్ట్రంలో లక్షలాది బీడీ పరిశ్రమలో పనిచేస్తున్న కుటుంబాలు ఈ జీవన భృతి పై ఆశలు పెట్టుకొని ఉన్నారని. ప్రభుత్వం ఈ హామీని అమలు చేస్తే కార్మిక కుటుంబాలకు పెద్ద ఊరట నిచ్చినట్టవుతుంది.కాబట్టి బీడీ పరిశ్రమలో పనిచేస్తున్న వివిధ రంగాల కార్మికుల కష్టాలు, వారి కుటుంబాల ఆర్థిక పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని ఈ అసెంబ్లీ సమావేశాల్లో తగిన బడ్జెట్ కేటాయించి నెలకు రూ.4016 జీవన భృతి అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.

## ఎన్నికలలో ఇచ్చిన హామీ నిలబెట్టుకున్న 9వ వార్డు కౌన్సిలర్ పొనగంటి రాము

**జమ్మికుంట, మార్చి 15 (జనం సాక్షి):**జమ్మికుంట పట్టణంలోని 9వ వార్డులో బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ పొనగంటి రాము వార్డులో ఆడపిల్ల పెండ్లి కి పదివేల రూపాయలు,ఆడపిల్ల పుడితే 5000 రూపాయలు బ్యాంకులో ఫిక్స్ చేసి బాండ్ ఇస్తామని ఎన్నికల ప్రచారం లొ హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీ ప్రకారం ఆదివారం కంది స్వరూప, మల్లయ్య కుమార్తె వివాహానికి వార్డ్ కౌన్సిలర్ పొనగంటి రాము ఆయన సతీమణి పొనగంటి స్వప్న సతీ సమేతంగా హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి పదివేల రూపాయలు అందజేశారు.అనంతరం కౌన్సిలర్ రాము మాట్లాడుతూ మాట ఇచ్చిన ప్రకారము కట్టుబడి ఉంటానని, వార్డులో ఇక ముందు ఏ ఆడబిడ్డ వివాహం అయిన, ఆడపిల్ల జన్మించిన, అలాగే వార్డులోని ప్రజలకు ఏ ఆపద వచ్చిన వారి వెంటే ఉండి సమస్యలు పరిష్కరిస్తామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు వార్డులోని యువకులు, మిత్రులు పాల్గొన్నారు.



## పారిశుద్ధ కార్మికుల చలో హైదరాబాద్ విజయవంతం చేయండి



**గంభీరావుపేట మార్చి 15 (జనం సాక్షి);**చలో హైదరాబాద్ 17వ తారీకు పారిశుద్ధ కార్మికుల హక్కుల పోరాటం విజయవంతం చేయాలని కార్మిక సంఘాలు పిలుపునిచ్చారు అందులో భాగంగా గంభీరావుపేట మండలంలోని పారిశుద్ధ కార్మికులు చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పెండింగ్ వేతనాలు చెల్లించాలని ప్రతి నెల ఒకటో తారీకు జీతాలు అందించాలని కోరారు ఈనెల 17వ తారీకు జరగబోయే పారిశుద్ధ కార్మికుల హక్కుల పోరాటం విజయవంతం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో దమ్మన్నపేట అంజా గౌడ్ బరిగెల బిక్షపతి ఎల్లవ్వ రాములు బొందయ్య నర్సింలు రాజనర్సు దేవయ్య ఎల్లవ్వ తదితరులు పాల్గొన్నారు

## ఫరీద్ పేటలో ఘనంగా కాన్సిరాం జయంతి వేడుకలు



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 15 (జనం సాక్షి)**బహుజనుల పితమహుడు పోరాట యోధుడు, బహుజనులకు రాజ్యాధికారం ను అందించిన ధీరుడు మాన్యవార్ కాన్షిరాం జయంతి ని కామారెడ్డి జిల్లా పాల్వంచ మండలం ఫరీద్ పేట్ గ్రామం లో ఆదివారం ఘనంగా జరపడం జరిగింది. ఈ సందర్భంగా మాన్యశ్రీ కాన్షిరాం విగ్రహానికి పూలమాలలు వేసి,నినాదాలు చేసి, అతను చేసిన గొప్ప కర్తవ్యాలను,చరిత్రను మననం చేసుకొని అతని ఆశయ సాధనలో ముందుకెళ్తూ బహుజన రాజ్యాధికారం సాధించుకోవాలని మాట్లాడటం జరిగింది. ఇందులో బహుజన నాయకులు ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం కామారెడ్డి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బట్టెంకి బాల్ రాజు, ఎస్సీ,ఎస్టి ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొంగల వెంకట్, నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు కేశపురం రమేష్, మల్లికార్జున్, సిహెచ్.నర్సింలు,అన్నారం బాల్ రాజా గౌడ్, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు బట్ట వెంకట్ రాములు,ఆశం దీపక్ గౌడ్,బట్ట శంకర్,మేకల రాజు,బట్ట రాజు,బట్ట లక్ష్మి నర్సు, కముటం సిద్దరాములు,కొంగల భూమేష్,బి.రవీందర్,ఎస్.రాజేష్ మొదలగువారు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్యాలయంలో ఆరోగ్య శిబిరం



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 15 (జనం సాక్షి)**తెలంగాణ ప్రభుత్వ ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న 99 రోజుల కార్యక్రమం లో భాగంగా ఆదివారం కామారెడ్డి మున్సిపల్ కార్యాలయంలో ఆరోగ్య శిబిరం నిర్వహించారు.ఈ మెడికల్ క్యాంప్లో మున్సిపల్ సిబ్బంది మరియు మున్సిపల్ కార్మికులకు వైద్య పరీక్షలు నిర్వహించారు.మొత్తం 68 మంది సిబ్బంది మరియు కార్మికులకు వైద్య పరీక్షలు నిర్వహించగా, అవసరమైన వారికి రక్త పరీక్షల కోసం నమూనాలు సేకరించి ల్యాబ్కు పంపించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ రాజేందర్ రెడ్డి, ఆరోగ్య విస్తీర్ణ అధికారి రవీందర్, ఏఎన్ఎంలు సిబ్బంది, ఆశా వర్కర్లు, మున్సిపల్ సిబ్బంది మరియు కార్మికులు పాల్గొన్నారు.

## పోచమ్మ బోనాలతో ఊరేగింపు వెళుతున్న మహిళలు

## ఘనంగా పోచమ్మ బోనాలు



**చొప్పదండి, మార్చి 15( జనం సాక్షి)** :మండలంలోని గుమ్లాపూర్ గ్రామం లో ఆదివారం గౌడ కులస్థుల ఆధ్వర్యంలో ఎల్లమ్మ పట్నాల ఉత్సవాల్లో భాగంగా పోచమ్మ బోనాలు ఘనంగా నిర్వహించారు. మహిళలు బోనం ఎత్తుకొని డప్పు చప్పుల , డీజే పాటల మధ్య శివసత్తుల పూనకాలితో గ్రామవీధుల గుండా తరలి వెళ్తుండగా పెద్దలు ,పిల్లలు నృత్యం చేస్తూ సందడి చేశారు. పోచమ్మ తల్లి గుడికి చేరుకొని బోనాన్ని నైవేద్యంగా సమర్పించి మొక్కలు చెల్లిం చారు. పోచమ్మ ఆశీస్సులు గౌడ కులస్తులపై, గ్రామ ప్రజలపై ఎల్లవేళలా ఉండాలని వేడుకున్నామన్నారు. సిద్ధోగ మహోత్సవానికి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి రేణుక ఎల్లమ్మ తల్లి ఆశీస్సులు పొందాలని కోరారు. కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షుడు పెరమండ్ల రాజా గౌడ్, ఉపాధ్యక్షులు బోడిగే రాజేశం గౌడ్, కార్యదర్శి పెరుమాండ్ల కనకయ్య గౌడ్, బీసావేణి రాజశేఖర్ గౌడ్, బొడిగ మల్లేశం గౌడ్, బీసావేణి పర్శరాములు గౌడ్, మహేష్ గౌడ్ యూత్ ప్రెసిడెంట్ పెరుమాండ్ల పర్శరాములు గౌడ్ ,దీనేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## వాలీబాల్ అసిస్టెంట్ కోచ్గా రాజశేఖర్ నియామకం



**ముస్తాబాద్ మార్చి 15( జనం సాక్షి)**జాతీయస్థాయి తెలంగాణ యువత వాలీబాల్ అసిస్టెంట్ కోచ్ గా రాజశేఖర్ ను నియమించారు. ముస్తాబాద్ స్థానిక పోలీస్ స్టేషన్లో కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తూ యువకులకు క్రీడల్లో ఉత్తేజాన్ని పరుస్తూ సలాలు సూచనలిస్తూ మార్చ్ 15 నుండి 20వ తేదీ వరకు ఒడిస్సా లొని భువనేశ్వర్ లో జరిగే యువత వాలీబాల్ పోటీలకు కోచ్ గా నియామకమైన రాజశేఖర్ ను, ముస్తాబాద్ మండలవాసులు అభినందించారు

# గ్రామపంచాయతీ సిబ్బందికి సన్మానం



**ముత్తారం మార్చి 15(జనంసాక్షి)** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మక ంగా అమలు చేస్తున్న 99 రోజుల ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికలో భాగంగా హరిపురం మచ్చుపేట గ్రామపం చాయతీలలో ఆదివారం గ్రామపంచాయతీ సిబ్బందికి సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఆయా గ్రామల సర్పంచులు మెంగని సమత తిరుపతి,సర్పంచ్ చిలివేరి జ్యోతి లక్ష్మణ్ గ్రామపంచాయతీ సిబ్బంది ని శాలువాలతో ఘనంగా సత్కరించి నిత్యవసర సరుకులను పంపిణీ చేశారు.గ్రామ అభివృద్ధి,పరిశుభ్రత కార్యక్రమాల్లో విశేషంగా పనిచేస్తున్న సిబ్బందిని అభినందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కోసం గ్రామపంచా యతీ సిబ్బంది చేస్తున్న సేవలు ప్రశంసనీయమని తెలిపారు.ప్రభుత్వ పథకాలు, పారిశుధ్య కార్యక్రమాలు ప్రజలకు చేరవేయడంలో వారి కృషి కీలకమని పేర్కొన్నారు. గ్రామాన్ని పరిశుభ్రంగా,అభివృద్ధి దిశగా తీసుకెళ్లడంలో సిబ్బంది మరింత చురుకుగా పనిచేయాలని సూచి ంచారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శిలు నవ్య,లక్ష్మణ్ బాబు,ఉపసర్పంచ్ కూస తిరుపతి,వార్డు సభ్యులు కళావేనా దేవరాజు, బంధరపు సాగర్ దుండే జ్యోతి రాణి, మదాసి స్వరూప తోపాటు తదితరులు పాల్గొన్నారు

## కల్వచర్ల గ్రామంలో గ్రామపంచాయతీ సిబ్బందికి సన్మానం



**రామగిరి జనం సాక్షి:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న 99 రోజుల స్పెషల్ డ్రైవ్ ప్రత్యేక కార్యాచరణలో భాగంగా ఈరోజు కల్వచర్ల గ్రామంలో గ్రామ పంచాయతీ సిబ్బందికి సన్మాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ శ్రీమతి రేండ్ల శారద కుమారస్వామి గారు అధ్యక్షత వహించారు. గ్రామ అభివృద్ధికి కృషి చేస్తున్న గ్రామ పంచాయతీ సిబ్బందిని శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా సర్పంచ్ రేండ్లశారదకు మారస్వా మిగారుమాట్లాడుతూగ్రామఅభివృద్ధిలోగ్రామపంచాయతీ సిబ్బంది కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన ప్రగతి కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీధర్ గారు మరియు గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## రైతుకు తప్పని బాధలు - మక్క కొనుగోలు కేంద్రాలు ఊసు లేదు



**కథలాపూర్ మార్చి 15(జనం సాక్షి )** కథలాపూర్ మండలకేంద్రంలో తెరు చుకోని మక్కా కొనుగోలు కేంద్రాలు– రైతుకు తప్పని బాధలు ఈ ఏసంగి మక్కా పంట రైతు చేతికి వచ్చి పది రోజులు గడుస్తున్నా కొనుగోలు కేంద్రాల ఊసు లేదు ఓ పక్క వాతావరణం మొగులు పట్టి వర్షం ఎప్పుడు వస్తుందో తెలియ కుండా ఉంది. ఇంకోపక్క మక్కలు కుప్పలు రైతు గుండెల్లో గుబులు పుట్టిస్తున్నాయి తొందరగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులను ఆదుకోవాలని కోరుతున్నారు వాతావరణ పరిస్థితుల తోటి దొరికిందే చాన్సుగా దళారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు క్వింటాలుకు 1600 చొప్పున కొనుగోలు చేస్తూ రైతు జేబుకు చిల్లులు పెడుతున్నారు.

# ఉచిత వైద్య శిబిరంకు విశేష స్పందన



**మల్లాపూర్, మర్చి15(జనంసాక్షి)** సాతారం గ్రామంలోఉచిత వైద్య శిబిరంమననేస్తాం స్వచ్ఛంద సంస్థ వ్యవస్థపాకుడు బొడ్డు రాజేష్ ఆధ్వర్యం ప్రాథమిక పాఠశాల ఆవరణలో ఆదివారం నిర్వహించరు అరుణీ హాస్పిటల్ జగిత్యాలడా, నగేష్ ఎండీ వైద్య బృందంచే సుమారు 180 మందికి పరీక్షించి ఉచితంగా మందులు ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమం లో సర్పంచ్ పోతావేణి నారాయణ, ఉపసర్పంచ్ బేతి జగన్ వార్డు సభ్యులకు వుండుగుల శేఖర్, జేడీ ముత్యం తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

## బిఆర్ఎస్వి,నాయకులు కంచర్ల రవి గౌడ్




**సిరిసిల్ల టౌన్ మార్చి 15 (జనం సాక్షి)** ఎన్నికల సమయంలో ఆర్టీసీ కార్మికులకు అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పుడు ఆ హామీలన్నింటినీ గాలికి వదిలేశారని కంచర్ల రవి గౌడ్ మండిపడ్డారు. ఆదివారం సిరిసిల్ల తెలంగాణ భవన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రెండు సంవత్సరాలుగా ఆర్టీసీ కార్మికుల సమస్యలను పట్టించుకోకుండా ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన ఆర్టీసీ కార్మికులను ఈ ప్రభుత్వం పూర్తిగా మోసం చేసిందని అన్నారు. ఆనాటి తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆర్టీసీని అభివృద్ధి చేసి కార్మికులకు అండగా నిలిచిన నాయకుడని గుర్తు చేశారు. కానీ ప్రస్తుతం ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆర్టీసీని పూర్తిగా ప్రైవేటీకరణ చేసి కార్మికులను రోడ్డున పడేయాలనే కుట్ర చేస్తున్నారని ఆరోపించారు.అధికారంలో లేనప్పుడు ఒక మాట, అధికారంలోకి వచ్చిన తర్వాత మరో మాట మాట్లాడటం కాంగ్రెస్ ప్రభుత్వానికి అలవాటైందని తీవ్రంగా విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఆర్టీసీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని, లేదంటే ఆర్టీసీ కార్మికులతో కలిసి పెద్ద స్థాయిలో ఉద్యమం చేపడతామని కంచర్ల రవి గౌడ్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆరెల్లి వినయ్, వద్దూరి వేణు, ఎండి అజ్జు, వరుణ్, ప్రశాంత్, సాయి, నరేష్ తదితరులు పాల్గొన్నారు

## గ్రామ పంచాయతీ సిబ్బందికి సన్మానం చేసిన సర్పంచ్ పెద్ది గరి యాదమ్మ శ్రీనివాస్




**ముస్తాబాద్ మార్చి 15 (జనం సాక్షి)** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ కార్యక్రమంలో ముస్తాబాద్ మండలం పోతుగల్ గ్రామపంచాయతీ వద్ద సర్పంచ్ పెద్దిగారి యాదమ్మ శ్రీనివాస్ ఆధ్వర్యంలో వార్డ్ సభ్యులతో కలిసి కారోబార్ రాములు,విలేజ్ అసిస్టెంట్ లు శ్రీనివాస్, శ్రీకాంత్,పారిశుద్ధ కార్మికులు లక్ష్మి,జనమ్మ, చంద్రకళ, లక్ష్మినర్సవ్వ,దేవరాజు,లక్ష్మణ్ పంపు డ్రైవర్స్ అంజయ్య,కేసుగాని రాజు లను సన్మానించారు.ఈ సందర్భంగా సర్పంచ్ యాదమ్మ శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామ ప్రజలకు సేవలు అందిస్తూ,గ్రామ పరిశుభ్రతలో పంచాయతీ సిబ్బంది కీలకంగా పని చేస్తారని పేర్కొన్నారు.ప్రతి రోజు ప్రజలకు త్రాగునీరు అందిచడం, మురికికాలువలలో చెత్తను తొలగించడం. వీధులన్నీ పరిశుభ్రంగా ఉంచడం వల్లనే మనమంతా ఆరోగ్యంగా ఉంటున్నామని తెలిపారు. పంచాయతీ కార్మికులను సన్మానించడం వారికి చేయూతనందించడం ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించాలని గ్రామస్తులను కోరారు.వారి పట్ల చులకన భావం ఉండకూడదన్నారు. ఈ కార్యక్రమంలో వార్డ్ సభ్యులు ఆది శేఖర్, కారంగుల వెంకట్రావ్,గీస అనిత శ్రీనివాస్,జిల్లెల్ల రేణుక దేవరాజు నాయకులు పెద్దిగారి శ్రీనివాస్,చంద్రమౌళి, శంకర్, దర్మేందర్, రాజమల్లయ్య గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫా పంపిణీ



**ఆర్మూర్,మార్చి15 (జనంసాక్షి):** ఆర్మూర్ పట్టణంలో ముస్లిం మైనారిటీ కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం అందజేసిన రంజాన్ తోఫాను ఆర్మూర్ పట్టణ అధ్యక్షుడు, మార్కెట్ కమిటీ చైర్మన్ సాయిబాబా గౌడ్, మున్సిపల్ చైర్మన్ గోనెలహరి రఘు,వైస్ చైర్మన్ వెంకట్ రెడ్డిలు చేతుల మీదుగా ఆదివారం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రంజాన్ పండుగ సమాజంలో ఐక్యత,సహనానికి ప్రతీకగా నిలుస్తుందన్నారు.పేద కుటుంబాలకు సహాయం చేయడం ప్రతి ఒక్కరి బాధ్యతని పేర్కొన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం మైనారిటీలకు పెద్దపీట వేస్తుందన్నారు.ప్రజలందరూ కలిసిమెలిసి రంజాన్ పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో మైనారిటీ పెద్దలు, కాంగ్రెస్ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## అల్లిపూర్‌లో నూతన వారసంత మార్కెట్ ప్రారంభం

**జనం సాక్షి రాయికల్ :** రాయికల్ మండలం అల్లిపూర్ గ్రామంలో గ్రామ సర్పంచ్ ఎంబారి గౌతమి వెంకటేష్ ఉప సర్పంచ్ గురులింగం వినయ్ కుమార్ మరియు ఎంపీవో సుష్మ గ్రామ వార్డ్ మెంబర్స్, గ్రామ పంచాయతీ ఇన్చార్జ్ సెక్రెటరీ శ్రీహరి, కారాబార్ రాజేందర్ గ్రామ ప్రజలు ప్రజా ప్రతినిధులుతో కలిసి నూతన వారసంతను ప్రారంభించారు.మండల గ్రామీణ ప్రాంత రైతులు, వ్యాపారులు తమ ఉత్పత్తులను నేరుగా విక్రయించుకునేలా ఈ వారసంత ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.



## అనిరుద్ కుటుంబాన్ని ప్రమర్శించిన

### టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చ్ 15 (జనం సాక్షి)** అనారోగ్యంతో చనిపోయిన మంగలి దేవేందర్ కుమారుడు అనిరుద్, కుటుంబాన్ని పరామర్శించిన టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం చంద్రశేఖర్ రెడ్డి ఆదివారం పరామర్శించారు.కామారెడ్డి పట్టణంలోని అశోక్ నగర్ కాలనీకి చెందిన మంగలి దేవేందర్ కుమారుడు అయినటువంటి అనిరుద్ వయసు 13 సంవత్సరాలు ఇటీవల అనారోగ్యంతో స్వర్గస్తులైన అనిరుద్ చిత్రపటానికి పూలమాలవేసి నివాల్పులు అర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన టీపీసీసి స్టేట్ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి,ఈ కార్యక్రమంలో, కాంగ్రెస్ సీనియర్ నాయకులు,పంపరి లక్ష్మణ్, జమీల్,కామారెడ్డి మాజీ కౌన్సిలర్లు,జూలూరి సుధాకర్, సాయిబాబా, రాజశేఖర్, సునీల్ గౌడ్, నర్సుల మహేష్,ఉన్నారు.

## అల్లిపూర్ లో నూతన వారసంత మార్కెట్ ప్రారంభం

**జనం సాక్షి రాయికల్ :** రాయికల్ మండలం అల్లిపూర్ గ్రామంలో గ్రామ సర్పంచ్ ఎంబారి గౌతమి వెంకటేష్ ఉప సర్పంచ్ గురులింగం వినయ్ కుమార్ మరియు ఎంపీవో సుష్మ గ్రామ వార్డ్ మెంబర్స్, గ్రామ పంచాయతీ ఇన్చార్జ్ సెక్రెటరీ శ్రీహరి, కారాబార్ రాజేందర్ గ్రామ ప్రజలు ప్రజా ప్రతినిధులుతో కలిసి నూతన వారసంతను ప్రారంభించారు.మండల గ్రామీణ ప్రాంత రైతులు, వ్యాపారులు తమ ఉత్పత్తులను నేరుగా విక్రయించుకునేలా ఈ వారసంత ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.

# గ్రామ అభివృద్ధిలో పంచాయతీ సిబ్బంది కీలక పాత్ర

### సిబ్బంది, కార్మికులకు శుభాకాంక్షలు తెలిపిన సర్పంచ్ లింగారెడ్డి



**ఆర్మూర్,మార్చి 15 (జనంసాక్షి):** దేగాం గ్రామ అభివృద్ధి, పరిశుభ్రతలో పంచాయతీ సిబ్బంది పాత్ర ఎంతో కీలకమని దేగాం సర్పంచ్ ఇట్టేడి లింగారెడ్డి అన్నారు.ఆదివారం ఆలూరు మండలంలోని దేగాం గ్రామంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ? ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గ్రామ పంచాయతీ సిబ్బంది,పారిశుద్ధ్య కార్మికులకు ఘన సన్మానం నిర్వహించారు.ఈ సందర్భంగా కారోబార్, ట్రాక్టర్ డ్రైవర్,సఫాయి కార్మికులు, పంచాయతీ సిబ్బందిని గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు శాలువాలు కప్పి సత్కరించారు.గ్రామ పరిశుభ్రత కోసం ప్రతిరోజూ కష్టపడుతున్న కార్మికుల సేవలను గుర్తిస్తూ వారికి అభినందనలు తెలిపారు.అలాగే సర్పంచ్,గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు పంచాయతీ సిబ్బందిపై పూలు జల్లి తమ ప్రేమాభిమానాలను చాటుకున్నారు.వారి సేవలను గౌరవిస్తూ వారికి ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా సర్పంచ్ ఇట్టేడి లింగారెడ్డి మాట్లాడుతూ గ్రామ పరిశుభ్రత, ప్రజల ఆరోగ్య పరిరక్షణలో పంచాయతీ సిబ్బంది అంకితభావంతో పనిచేస్తున్నారని అన్నారు. గ్రామాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్లడంలో వారి కృషి ఎంతో గొప్పదని పేర్కొన్నారు.వారి సేవలను గుర్తించి సన్మానించడం గర్వకారణమని తెలిపారు. ఉప సర్పంచ్ ధర్మపురి మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కోసం పంచాయతీ సిబ్బంది నిరంతరం కష్టపడుతున్నారని అన్నారు.గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో వారి సేవలు ఎంతో విలువైనవని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి ఉమా, వార్డ్ సభ్యులు,గ్రామ పెద్దలు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# పారిశుధ్య కార్మికులకు వైద్య పరీక్షలు



**ముత్తారం మార్చి 15(జనంసాక్షి)** ప్రజాపాలన ప్రగతి 99 రోజుల ప్రణాళిక కార్యచరణలో భాగంగా ఆదివారం ముత్తారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మండల అభివృద్ధి అధికారి సురేష్ ఆధ్వర్యంలో మండల వైద్యాధికారి అమరేందర్ రావు పారిశుధ్య కార్మికులకు వైద్య పరీక్షలు నిర్వహించారు.ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ వార్డులను నిత్యం పరిశుభ్రంగా ఉంచుతూ ప్రజల ఆరోగ్యాలను రక్షించే కార్మికులు ఆరోగ్యంగా ఉండేందుకు ప్రభుత్వం ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు వైద్యపరీక్షలు చేయించినట్లు తెలిపారు.శానిటరీ కార్మికులు,డ్రైవర్లకు,కార్మికులకు బిపి,షుగర్,తోపాటు రక్త నమూనలు సేకరించి,వైద్య పరీక్షలు చేయించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నరేష్,హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాస్, స్టాఫ్ నర్స్ నర్సమ్మ, మహిళా ఆరోగ్య కార్యకర్త స్రవంతి, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ లలిత తోపాటు తదితరులు పాల్గొన్నారు

# గ్రామపంచాయతీ సిబ్బందికి ఘన సన్మానం



మల్లాపూర్, మర్చి15(జనంసాక్షి )ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా ఆదివారం మల్లాపూర్ ఎం.పీ.డీ.ఓ జగదీశ్ ఆధ్వర్యంలో మల్లాపూర్ మేజర్ పంచాయతీ కార్యాలయం లో పారిశుధ్య కార్మికు లకు మాస్కులు అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్బంగా సర్పంచ్ చిట్యాల లక్ష్మణ్ మాట్లాడుతూ పరిసరాలను శు భ్రంగా ఉంచి, ప్రజల ఆరోగ్యాన్ని కాపాడే పారిశుద్ధ్య కార్మికులను గౌరవించడం, సన్మానించడం వారి కష్టాన్ని గుర్తించి, గౌరవించడం సామాజిక బాధ్యత అని, గ్రామస్థులందరి ఆరోగ్యాన్ని రక్షించే వారి ఆరోగ్యం కోసం వైద్య పరీక్షలు కూడా చేయిస్తున్నామని,పారిశుధ్య కార్మికులను సామాజిక వైద్యులు గా కొనియాడుతూ..వారి సేవలు వెలకట్టలేనివని వారి శ్రమను గుర్తించి ఇలాంటి సన్మాన కార్యక్రమాల ద్వారా వారిలో ఉత్సాహాన్ని నింపడం చాలా అవసరం అని అన్నారు.ఈ కార్యక్రమం లో ఉప సర్పంచ్ గడ్డం సోమరెడ్డి, కార్యదర్శి శ్రీనివాస్, పారిశుధ్య కార్మికులు చంద్రయ్య గంగాశం లక్ష్మి రాజం వార్డు సభ్యులు ముత్యాల గంగారాజం,కొంపెల్లి రాకేష్, ముష్కరి రమేష్, ఎనుగంటి నరేష్, ఎం.డీ షబ్బీర్, అరికుప్పల రాజం, కదుర్క లక్ష్మి ,అల్లె లత చంద్రయ్య, శనిగారపు లావణ్య నరేష్, కాషవత్తుల లక్ష్మి, ఏనుగు లక్ష్మి, జ్ఞానేశ్వరి, ఆశా కార్యకర్తలు రమ, లీలా రాణి, ఏవీఆర్ తదితరులు పాల్గొన్నారు

# చలివేంద్రాలు ప్రారంభించిన విహెచ్ఆర్ ఫౌండేషన్



**గోదావరిఖని,జనంసాక్షి :**స్థానిక ప్రధాన చౌరస్తాలో వి.హెచ్.ఆర్ ఫౌండేషన్ ద్వారా వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రజలు వాహనదారులకు దాహార్తి తీర్చేందుకు చల్లటి త్రాగునీరు అందించాలనే ఉద్దేశంతో నియోజకవర్గ పరిధిలో ఆదివారం బి పవర్ హౌస్, గోదావరిఖని ప్రధాన చౌరస్తా అలాగే ఎనిమిదవ కాలనీలో చలివేంద్రాలు ప్రారంభించామని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు విహెచ్ ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు వ్యాల్ల హరీష్ రెడ్డి తెలిపారు. బాటసారుల, వాహనదారులు వృద్ధులు చల్లని త్రాగునీటిని సద్వినియోగం చేసుకోవాలని హరీష్ రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధి జాహిద్ పాషా, యువజన విభాగ అధికార ప్రతినిధి బూరుగు వంశీకృష్ణ, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కడమల్ల శ్రీహరి, రోడ్డ సంపత్, ఎమ్మార్పీఎస్ ముఖ్య నాయకులు కన్నూరి ధర్మేందర్, పల్లె బాపు, కాసిపేట సదానందం, వడ్లూరి శ్రీను, మార్వల్లి శ్రీను, బి ఆర్ఎస్ పార్టీ యువ నాయకులు పోయిల రవి, అనిల్, ప్రవీణ్ పాల్గొన్నారు.

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న పట్టణ సీఐ నరహరి

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 15 (జనం సాక్షి)**కామారెడ్డి పట్టణంలోని మదీనా మసీదులో ఇఫ్తార్ విందులో పాల్గొన్న టౌన్ ఎస్‌హెచ్ఓ నరహరి కామారెడ్డి పట్టణంలోని పాత బస్టాం డ్ వద్ద గల మదీనా మసీదులో ఆదివారం నిర్వహించిన ఇఫ్తార్ విందు ఆధ్యాత్మిక వాతావరణంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి కామారెడ్డి టౌన్ ఎస్‌హెచ్ఓ నరహరి ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు.ఈ సందర్భం గా ఎస్‌హెచ్ఓ నరహరి రంజాన్ మాసం యొక్క విశిష్టతను వివరించారు. రంజాన్ మాసం కేవలం ఉపవాసాల నెల మాత్రమే కాకుండా, మనస్సును పరిశుభ్రం చేసుకునే ఆత్మపరి శీలన కాలమని తెలిపారు. ఉపవాసం ద్వారా నియమం, సహనం, క్రమశిక్షణ పెంపొందుతాయని, అలాగే పేదల పట్ల కరుణాభావం మరింత బలపడుతుందని పేర్కొన్నారు.ఈ పవిత్ర మాసంలో దానధర్మాలు, సహనశీలత, సోదరభావం వంటి విలువలు మరింతగా వెలుగులోకి వస్తాయని చెప్పారు. అల్లా కృపతో సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం, సుఖసంతోషాలు నెలకొనాలని ఆకాంక్షించారు.అలాగే అన్ని వర్గాల ప్రజలు ఐక్యంగా ముందుకు సాగి కామారెడ్డి పట్టణాన్ని రాష్ట్ర స్థాయిలో ప్రత్యేక గుర్తింపు తీసుకురావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్ర మంలో కామారెడ్డి టౌన్ ఎస్ఐ వినయ్ సాగర్ ముస్లిం సోదరులు పాల్గొన్నారు.




## ఇల్లందు క్లబ్ లో భద్రతపై అవగాహన సదస్సు




**గోదావరిఖని,జనంసాక్షి :** భద్రతా అవగాహన కార్యక్రమం ఆర్.జి 1 ఏరియా ఇల్లందు క్లబ్ లో అన్ని భూగర్భగనులు,ఉపరితల గనులు, వివి ధ విభాగాలకు సంబంధించిన సూపర్‌వైజర్లకు సున్నాహానిని సాధించ్ డం కోసం భద్రతా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏరియా జి.ఎన్. డి. లలిత్ కుమార్ అధ్యక్షతన వహించారు.ముఖ్య అతిథులుగా జిఎం రెస్క్యూ కే. శ్రీనివాస్ రెడ్డి , ఏరియా సి.ఎం.ఓ. ఏ. ఐ ప్రెసిడెంట్ బి. మల్లేశం,ఏ.ఐ.టి. యు. సి డిప్యూటీ జనరల్ సెక్రటరీ మడ్డి ఎల్లా గౌడ్ హాజరైనారు.ఈ సందర్బంగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ప్రమాదాల నివారణలో వ్యవస్థల అమలు, గని/ఓపెన్‌కాస్ట్ హాల్ రోడ్లలో,బ్లాస్టింగ్ ఆపరేషన్లలో ప్రమాదాల నియంత్రణ చర్యలు , డంపర్లు, గ్రేడర్లు, వోల్వోలు, ఇతర భారీ యంత్రాల కదలికలు , విద్యుత్ మంటలు రాకుండా నివారణ చర్యలు, భూగర్భ గనులలో పైకప్పు అండ్ సైడ్ ఫాల్స్ కాకుండా నియంత్రణ చర్యలు, గని/ఓపెన్‌కాస్ట్ లలో వ్యక్తులు మరియు వస్తువులు పడిపోకుండా తీసుకోవాల్సిన చర్యలు ,గని నిర్వహణకు తీసుకోవలసిన చర్యలు మొదలైన వాటికి సంబంధించిన సూచనలు చేయడం జరిగినది.ఈ కార్యక్రమములో ఎస్ఓటూ జి. ఏం కే. చంద్రశేఖర్ , ఏరియా ఇంజనీర్ రామ్మోహన్, ఏజెంట్లు,మేనేజర్లు, డిప్యూటీ మేనేజర్లు , ఎన్విరాన్మెంట్ ఆఫీసర్స్ , గని సూపర్‌వైజర్లు మైనింగ్ ఎలక్ట్రికల్ మెకానికల్ మరియు సివిల్, గ్రూప్ ఇంజనీర్లు, పిట్ ఇంజనీర్లు, గని భద్రతా విద్యుత్ భద్రతా అధికారులు,పాల్గొన్నారు.

# పోచారం తండా గ్రామ పంచాయతీ భవనం ప్రారంభం

### ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన సర్పంచ్

### తండాను అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్తా: ఎమ్మెల్యే



**పెద్ద కొడప్గల్ మార్చి 15 (జనంసాక్షి):** పోచారం తాండ గ్రామాన్ని అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్తానని ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు తెలిపారు. ఆదివారం పోచారం తండా గ్రామ పంచాయతీ భవనాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. గ్రామ సర్పంచ్ సీతాబాయి, వార్డు సభ్యులు, పలువురు గ్రామస్థులు ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు మాట్లాడుతూ.. గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించడానికి కృషి చేస్తానని, అభివృద్ధి కోసం రహదారులు, తాగునీటి సదుపాయాలు, విద్యుత్, డ్రైనేజీ వ్యవస్థలు వంటి మౌలిక వసతులను మరింత మెరుగుపరచడానికి చర్యలు తీసుకుంటామని అన్నారు. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంపై కూడా ప్రత్యేక దృష్టి సారిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# బహుజన రాజ్యాదికార సదస్సు



●బీసీ ఆజాది ఫెడరేషన్ ఆధ్వర్యంలో మన్యశ్రీ కాన్షీరాం 92వ జయంతి వేడుకలు
●కాన్షిరామ్ కు నివాలులు అర్పించిన నాయకులు
●పేద ప్రజల రాజ్యాధికారమే కాన్షీరామ్ కు నివాళి: ప్రొ. గాలి వినోద్ కుమార్
●బీసీ ఎస్సీల ఐక్యతతో రాజ్యాధికారం సాధిస్తాం జక్కని సంజయ్ కుమార్

**శంకరపట్నం మార్చి15 (జనంసాక్షి):** మన్యశ్రీ కాన్షీరాం 92వ జయంతిని పురస్కరించుకోని శంకరపట్నం మండల కేంద్రంలో బీసీ ఆజాది ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు జక్కని సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో ఆదివారము బహుజన రాజ్యాధికార సదస్సు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉస్మానియా విశ్వవిద్యాలయ ప్రోఫేసర్ డా. గాలి వినోద్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై కాన్షిరామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా మండలంలోని నూతన సర్పంచ్, వార్డు సభ్యులకు సన్మానం చేశారు. ఈ కార్యక్రమములో గాలి వినోద్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణలో పేద ప్రజల రాజ్యాధికారమే కాన్షీరామ్ కు నిజమైన నివాళి అని అన్నారు. దాని సాధన కోసం గ్రామ గ్రామాన బీసీ, ఎస్సీ లను ఐక్యం చేస్తామని అన్నారు. ఈ దేశ పేద ప్రజల అభివృద్ధి కోసం కాన్షీరామ్ చేసిన త్యాగం ఎంతో గొప్పదని వివరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు చాపర్తి కుమార్ గాడ్గే, లింగంపల్లి మధుకర్, బొంగోని అభిలాష్ గౌడ్, లింగాపూర్ గ్రామ సర్పంచ్ మోరె స్వరూప, ఆయా గ్రామల వార్డు సభ్యులు తదితర నాయకులు పాల్గొన్నారు.

## షిర్కే బస్టాండ్‌లో చలివేంద్రాన్ని ఏర్పాటు చేసిన వీహెచ్ఆర్ ఫౌండేషన్

**యైటింక్లయిన్ కాలనీ మార్చి 15 (జనంసాక్షి):** వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు వీహెచ్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు వాల్య హరిష్ రెడ్డి చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఆదివారం షిర్కే బస్టాండ్ ఆవరణలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని స్థానిక కార్పోరేటర్లు మందల రమకిషన్ రెడ్డి, తాళ్ల చిన్నరాజయ్యలతో రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ముందుగా తెలంగాణ ల్లి విగ్రహానికి వారు పూలమాలవేసి నివాళులర్పించారు. వేసవిలో ఎండ తీవ్రతను దృష్టిలో పెట్టుకుని పాదాచారులు, ప్రయాణికులు మంచినీటి కోసం ఇబ్బంది పడవద్దనే కారణంగా వీహెచ్ఆర్ ఫౌండేషన్ సామాజిక బాధ్యతగా రామగుండం నియోజక వర్గంలో చలివేంద్రాలను ఏర్పాటు చేస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడి సదయ్య, ఎరవెల్లి గోపాల్‌రావు, కటకం సతీష్, పాలిత్య రవినాయక్, గూడెల్లి రాంచందర్, ఎరవెల్లి శ్రీనివాస్‌రావు, నాయి, నరేష్, సార్ల ఉదయ్, తిరుపతి, సంతోష్, సాయికిరణ్‌లు పాల్గొన్నారు.

## యువకుడు ఆత్మహత్య



**యైటింక్లయిన్ కాలనీ మార్చి 15 (జనంసాక్షి):** కార్పోరేషన్ పరిధిలోని 17వ డివిజన్ సంతోష్‌నగం ్లో శనివారం రాత్రి నిమ్మతి అజయ్ (20) అనే యువకుడు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఖని టూటౌన్ సీఐ ఎన్. ప్రసాద్‌రావు తెలిపిన వివరాల ప్రకారం సంతోష్‌నగర్‌లో నివాసం ఉంటున్న అజయ్ గత మూడు సంవత్సరాలుగా సబితం గ్రామానికి చెందిన యువతితో ప్రేమలో పడ్డాడు. సంవత్సరంపాటు ప్రేమ వ్యవహారం కొనసాగిందని, ఇటివల యువతి వేరే యువకుడితో ప్రేమలో పడగా అజయ్ దూరం పెడుతూ వచ్చిందన్నారు. దీంతో గడిచిన రెండు సంవత్సరాల క్రితం రెండు సార్లు క్రమిసంహారక మందు సేవించి ఆత్మహత్యకు పాల్పడ్డాడని తెలిపారు. ప్రేమ విషయంలో కుటుంబ సభ్యులు ఎంత నచ్చ చెప్పినప్పటికి మనోవేదనతో మానసికంగా కృంగిపోయి చివరకు ఇంట్లో ఎవరులేని సమయంలో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డట్లు సీఐ తెలిపారు. అజయ్ తండ్రి గత 10యేండ్ల క్రితం మరణించాడని తెలిపారు. అజయ్ తల్లి స్వరూప ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## మహిళ ఉన్నతే తెలంగాణ ప్రగతి మహిళా శక్తికి తెలంగాణ సర్కార్ పునరంకితం

### మాజీ పట్టణ అధ్యక్షురాలు ఇరికి రాజేశ్వరి



**యైటింక్లయిన్ కాలనీ మార్చి 15 (జనంసాక్షి) :** సమాజ ప్రగతికి మహిళా అభివృద్ధి అత్యంత కీలకకం ఒక మహిళ ఎదిగితే కుటుంబం ఎదుగుతుంది కుటుంబం ఎదిగితే సమాజం అభివృద్ధి చెందుతుంది మాజీ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షురాలు ఇరికి రాజేశ్వరి అన్నారు. ఆదివారం ఆమే మాట్లాడుతూ... తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం మహిళా సాధికారతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని ఉక్కు మహిళ ఇందిరమ్మలాగా రాష్ట్రంలో ప్రతి మహిళను తీర్చిదిద్దేందుకు ఇందిరా మహిళా శక్తి పథకాన్ని విజయవంతంగా అమలు చేస్తుందన్నారు. మహిళలను సంక్షేమ స్వయం ఉపాధి హార్దిక స్వాలంబన కోసం సమగ్ర చర్యలు తీసుకుంటుందని, ఆరోగ్య భద్రతతోపాటు ఆర్థిక భద్రత అధికారులకు వచ్చిన వెంటనే మహిళలకు ఉచిత ప్రయాణం అందించడం ఈ ప్రభుత్వ సంకల్పానికి నిదర్శనం రోజుకు 30 లక్షల మంది మహిళలు ఈ పథకాన్ని ద్వారా ప్రయాణిస్తున్నారని తెలిపారు. మహిళలకు ఆరోగ్యం కూడా అంతే ముఖ్యమని భావించిన ప్రభుత్వం 65 లక్షల మహిళా సంఘాల సభ్యులకి 30 రకాల వైద్య పరీక్షలు నిర్వహించి హెల్త్ ప్రొఫైల్ రూపొందించిందని, ఆరోగ్య భద్రతతోపాటు ఆర్థిక భద్రత కూడా కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంద న్నారు. మహిళా సంఘ సభ్యులకు రెండు లక్షల లోన్ బీమా 10 లక్షల వరకు ప్రమాద బీమా అందించడం ద్వారా వారి కుటుంబాలకు రక్షణ కల్పిస్తుందని, రాష్ట్రవ్యాప్తంగా 46 లక్షల గ్రామీణ పేద మహిళలకు నాలుగు లక్షల స్వయం సహాక సంఘాలకు వాటి గ్రామ సంస్థలకు మండల జిల్లా మహిళా సమైక్యలుగా విస్తరించడం విశేషమన్నారు.
వ్యాపారవేత్తలుగా మహిళలు మహిళా సంఘాలకు 36 వేల కోట్ల బ్యాంకు రుణాలు అందించిందని ఇందిరమ్మ రాజ్యం అంతేకాకుండా వడ్డీ లేని రుణాల పథకం కింద రెండేళ్లలో ఒకవేళ ఇరవై ఒక్క కోట్ల వడ్డీ భారాన్ని ప్రభుత్వం భరించిందని, మండల మహిళా సమైక్యల పెట్టుబడులతో 600 ఆర్టీసీ బస్సులను కొనుగోలు చేసి అద్దకివ్వడం ద్వారా నెలకు కోట్ల రూపాయల ఆదాయం పొందుతున్నారని, ఇందిరమ్మ క్యాంటీన్ వరి ధాన్య కొనుగోలు కేంద్రాలు యూనిఫామ్లను కుట్టడం పనులు వంటి కార్యక్రమాల ద్వారా మహిళలకు స్థిరమైన ఆదాయం లభిస్తుందని, ఇందిరా మహిళాశక్తి బజార్ మహిళలకు సోలార్ విద్యుత్ ఉత్పత్తి పెట్రోల్ బంకుల నిర్వహణ వంటి సైకోత రంగాల్లో అడుగులు పెడుతూ నెలకు లక్షల రూపాయల సంపాదించడానికి ఈరోజు తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు నాయకత్వంలో రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్‌ల ప్రోద్భలంతో నియోజకవర్గంలో గర్భిణీలకు బాలింతలకు అందించే 100ఎంఎల్ పాలసరఫరా చేయడంతోపాటు ముబైల్, అంగన్వాడీ ద్వారా రేషన్ పంపిణీ చేసినందుకు చర్యలు తీసుకుంటుందని త్వరలో అంగన్వాడీ కేంద్రాల్లో ఫేక్ బ్రేక్ ఫాస్ట్ పథకాన్ని ప్రారంభించేందుకు ప్రభుత్వం సిద్ధమవుతుందని తెలిపారు. కోటి మంది మహిళలు కోటీశ్వరుడు చేయడమే లక్ష్యంతో మహిళా సాధికారత సాధించాలనే ప్రోద్బలంతో మహిళా శక్తిని గుర్తించి వారికి అవకాశాలు కల్పిస్తూ సమాజం ఎంత వేగంగా అభివృద్ధి చెందుతుందో తెలంగాణ మోడల్ మరోసారి నిరూపిస్తుందన్నారు.



## ఉగాది ఉత్సవాలను జయప్రదం చేయండి

### మున్నూరుకాపు సంఘ సభ్యులు ఆకుల శశికుమార్‌పటేల్

**యైటింక్లయిన్ కాలనీ మార్చి 15 (జనంసాక్షి):** మున్నూరుకాపు సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 19న సాయంత్రం 5గంటలకు కృష్ణవేణి టాలెంట్ పాఠశాలలో ఉగాధి ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు సంఘం సభ్యులు ఆకుల శశికుమార్‌పటేల్, బండారి తిరుపతిపటేల్, బద్రి దేవేందర్‌పటేల్, బుద్దార్థి బాబుపటేల్ కులబాంధవులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఆదివారం ప్రెస్ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. తెలుగు సంవత్సరాధి ఉగాది పరాభవనామ సంవత్సరాన్ని పురస్కరించుకుని కులబాంధవులను ఒకేతాటిపై సంఘటితం చేయాలనే ఉద్దేశ్యంతో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా డాన్స్, పాటలు, నాటికల్లో పాల్గొనాలనే ఉత్సాహవంతులైన చిన్నారుల, మహిళలు, యువతి, యువకులు ఉగాది ఉత్సవాల బాధ్యులు పుప్పాల లత, రాపెల్లి కుమార్‌లను సంప్రదించి పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ ఉత్సవాలకు ముఖ్య అతిథులుగా రాజకీయ, పారిశ్రామికవేత్తలు, పలువురు హాజరవుతున్నట్లు తెలిపారు. ఆనంతరం ఉగాధి ఉత్సవాల పోస్టరు ఆవిష్కరించారు. ఈ విలేకరుల సమావేశంలో కటకం సతీష్, కాశెట్టి వెంకటేశం, నీలం రవి, తొగరి ప్రవీణ్, దామసాని సూర్యప్రకాష్, రాంపెల్లి కుమార్, తొట మల్లయ్య, పైడాకుల సమోదర్, లక్ష్మణ్, పుప్పాల లత తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇల్లు నిర్మాణానికి ముగ్గు పోసిన కార్పోరేటర్



**యైటింక్లయిన్ కాలనీ మార్చి 15 (జనంసాక్షి):** రామగుండం కార్పోరేషన్ పరిధిలోని 19వ డివిజన్‌లో ఇందిరమ్మ ఇల్లు కనకలక్ష్మీ అనే మహిళకు ఇల్లు మంజూరు కావడంతో కార్పోరేటర్ మారెల్లి సుశీలరాజిరెడ్డి నిర్మాణానికి ముగ్గు పోశారు. ఆదివారం రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ ఆదేశానుసారం ఇందిరమ్మ ఇల్లు మంజూరు కావడం జరిగిందని దీంతో ఇల్లు నిర్మించేందుకు ముగ్గు పోయడం జరిగిందని కార్పోరేటర్ తెలిపారు. ఎవరైతే డివిజన్‌లో నిరుపేదలు ఇళ్లులేని వారు ఉన్నారో గుర్తించి వారికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు జరిగేలా చూస్తా మన్నారు. ఎలాంటి తారతమ్యాలు లేకుండా నిజంగా ఎవరికి ఇల్లు లేవో వారికి ఇల్లు మంజూరు జరగడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మార్కా రాజు, పూజారి రాకేష్, బొల్లం రాజు, గాజుల కనకయ్యా, సదుల శ్రీనివాస్, అరెల్లి శ్రీనివాస్, సదుల అరుణ్, నాగరాజు, అంజి, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కాన్షీరాం జయంతి

**యైటింక్లయిన్ కాలనీ మార్చి 15 (జనంసాక్షి):** పట్టణములోని 15వ డివిజన్ వెంకట్రావుపల్లి గ్రామంలో మహనీయుడు కాన్షిరామ్ 92వ జయంతి వేడుకలను అలిండియా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ సంఘం నాయకులు బూడిద సమ్మయ్య, మేకల సురేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో బూడిద సమ్మయ్య మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాల కోసం కృషి చేసినవారిలో కాన్షిరాం ముఖ్యలని, అతని ఆశయాలను కొని యాడారు. ఈ కార్యక్రమంలో అలిండియా అంబేద్కర్ సంఘం రాష్ట్ర నాయకులు కార్యవర్గ సభ్యులు ఇరుగురాల కిష్టయ్య, రామగిరి రమేష్, బూడిద ఓదెలు, కండె లక్ష్మయ్య, చిప్ప కనకరాజు,మరుపాక చంద్రయ్య, ఆవుల ఓదెలు, తమ్మిశెట్టి కొమురయ్య,కుమార్, ప్రభాకర్, వేణు పాల్గొన్నారు.



# కాకతీయ మాజీ వీసి ప్రొఫెసర్ ఎన్.లింగమూర్తి మృతి విద్యారంగానికి తీరని లోటు

## తెలంగాణ ఎకనామిక్స్ ఫోరం అధ్యక్షులు నేదునూరి కనకయ్య

**కరీంనగర్ బ్యూరో, మార్చి 15 (జనంసాక్షి) :**
ప్రముఖ ఆర్థికవేత్త, కాకతీయ విశ్వవిద్యాలయం మాజీ ఉపకులపతి ప్రొఫెసర్ లింగమూర్తి ఆకస్మిక మరణం ఆర్థిక శాస్త్రానికి, యూనివర్సిటీ విద్యారంగానికి తీరని లోటని తెలంగాణ ఎకనామిక్స్ ఫోరం అధ్యక్షుడు నేదునూరి కనుకయ్య ఒక ప్రకటనలో తెలిపారు. కాకతీయ విశ్వవిద్యాలయ వీసీగా పనిచేసిన లింగమూర్తి అనారోగ్య కారణాలతో శనివారం రోజు వరంగల్ లో మృతి చెందారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సంతాప సభలో కనుకయ్య మాట్లాడుతూ... కాకతీయ విశ్వవిద్యాలయంలో నూతన కోర్సులు ప్రవేశపెట్టి, యూనివర్సిటీ విద్యను గ్రామీణ పేద బడుగు బలహీన వర్గాల వారికి అందుబాటులోకి తేవడానికి ఆయన అమలు చేసిన సంస్కరణలు వెలకట్టలేని వన్నారు. ప్రవేశపెట్టిన విద్యావేత్త ప్రొఫెసర్ లింగమూర్తి మరణం ఉన్నత విద్యారంగానికి తీరని లోటని, వారి ఆశయాల సాధన కొరకు కృషి చేయడమే నిజమైన నివాళి అని నేదునూరి కనకయ్య ఆ ప్రకటనలో పేర్కొన్నారు. దూరవిద్య వ్యాప్తి కోసం కృషిచేసి గ్రామీణులకు సైతం విద్యను అందుబాటులోకి తెచ్చిన ప్రగతి శీల, ప్రజాస్వామ్య పాలనా వేత్తగా లింగమూర్తిని అభివర్ణించారు. సమావేశంలో ఎకనామిక్ ఫోరం సలహాదారులు డాక్టర్ కె. మురళి మాట్లాడుతూ... ప్రొఫెసర్ లింగమూర్తి మూర్తి లేబర్ ఎకనామిక్స్ లోపట్టున్న గొప్ప ఆర్థిక శాస్త్ర అధ్యాపకులుగా గుర్తింపు తెచ్చుకున్నారని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల శ్రామిక విధానాల రూపకల్పనలో ఆయన క్రియాశీల పాత్ర పోషించారని తెలిపారు. ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ సి హెచ్ శ్రీనివాస్ మాట్లాడుతూ... మాజీ విసి లింగమూర్తి యూనివర్సిటీ విద్యా అభివృద్ధికి చేసిన సేవలను



కొనియాడుతూ సంతాప తీర్మానం ప్రవేశపెట్టారు. విద్యా రంగానికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని, యువ ఆర్థికవేతలకు స్ఫూర్తిగా నిలుస్తాయన్నారు. ఈ సమావేశంలో డాక్టర్ మనోహరచారి, డాక్టర్ టివి స్వామి, పరుశరాం రెడ్డి, వీరాస్వామి,బైరీ సుధాకర్, తిరుమల్ తదితరులు పాల్గొని శ్రద్ధాంజలి ఘటించారు.

# అక్రమంగా మట్టి తరలిస్తున్న టిప్పర్లపై కేసు నమోదు

**వేములవాడ రూరల్, మార్చి 15 (జనంసాక్షి) :**




పాత కొడిముంజ గ్రామం నుంచి ఆదివారం ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా మట్టిని తరలిస్తున్న రెండు టిప్పర్లను స్వాధీనం చేసుకొని డ్రైవర్లతో పాటుగా ఓనర్లపై కేసు నమోదు చేసినట్లు వేములవాడ రూరల్ ఎస్సై వెంకట్రాజం తెలిపారు. సంబంధిత అధికారుల నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా మట్టి, ఇసుక తరలించినట్లయితే కేసులు నమోదు చేస్తామని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు.

# సేవలకు సన్మానం..



**ఆర్మూర్,మార్చి 15 (జనంసాక్షి):**
ఆర్మూర్ మండలంలోని కోమన్ పల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో గత 18 సంవత్సరాలుగా కారోబర్ గా సేవలు అందించినటువంటి తాడికొండ నవీన్ కుమార్ ను గ్రామ సర్పంచ్ కావ్య ప్రవీణ్ గౌడ్ ఆదివారం ఘనంగా సత్కరించారు.గ్రామ పంచాయతీల అభివృద్ధిలో సిబ్బంది పని తీరుతో ముడిపడి ఉంటుందని సర్పంచ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సెక్రెటరీ నవీన్, ఫీల్డ్ అసిస్టెంట్ నరేష్,జిపి ఎలక్షన్ గొర్రె శ్రావణ్, వార్డు సభ్యులు గంగ యమున,బండి అనుష, గ్రామ పెద్ద మనుషులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# కాన్షిరామ్ ఆలోచనలకు అనుగుణంగా ముందుకు

**పెద్దపల్లి,మార్చి 15(జనంసాక్షి) :**
కాన్షిరామ్ ఆలోచనలకు అనుగుణంగా ప్రజల పక్షాన ముందుకు సాగుతామని మాదిగ శక్తి వ్యవస్థాక అధ్యక్షులు బొంకూరి సురేందర్ సన్నీ తెలిపారు. మాదిగ శక్తి జిల్లా అధ్యక్షులు కల్లెపల్లి రవి ఆధ్వర్యంలో కాన్షిరామ్ 92వ జయంతి ఉత్సవాలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని జండా కూడలిలో కాన్షిరామ్ విగ్రహానికి సురేందర్ సన్ని, తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సురేందర్ సన్ని మాట్లాడుతూ రాజ్యాధికారానికి దూరంగా ఉన్న అట్టడుగు జాతులను రాజ్యాధికారం వైపు నడిపించినప్పుడే కాన్షిరామ్‌కు నిజమైన నివాళులు అర్పించినట్లని అన్నారు. అనంతరం మాదిగ శక్తి లోగోను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు మంద భాస్కర్ యాదవ్,తాడూరి శ్రీమాన్,కుక్క కనుకరాజ్, రామగిరి చంద్రమౌళి, బొడ్డుపల్లి రామ్మూర్తి,ఆర్నకొండ ఈశ్వర్, టాంక్ జై దేవ్ లడ్డు, పుల్లూరి మధు,కుక్క రవి, ఎం.పర్వతాలు, సంతోష్,తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ పాల్టిపార్పష్ వర్కర్లని ఘనంగా సన్మాంచిన సర్పంచి బద్ధం మహేందర్

**కథలాపూర్, మార్చి 15(జనంసాక్షి)**



ప్రజా పాలన ప్రగతి నివేదన కార్యక్రమంలో భాగంగా కథలాపూర్ మండలంలోని భూషణరావుపేట గ్రామపంచాయతీ మల్టీపర్పస్ వర్కర్లను ఘనంగా సన్మానించడం జరిగింది. మరియు వారికి హెల్త్ చెకప్ చేయించి అవసరమైన మందులు ఇప్పించి మల్టీ విటమిన్ సప్లిమెంట్లను డ్రై ఫ్రూట్స్ ఇప్పించడం జరిగింది. మల్టిపార్పష్ వర్కర్లు రోడ్డు డ్రైనేజీ కి సంబంధించి మల్కయ్య, గట్టయ్య, డ్రైవర్ గా ఉన్న దాసరి అంజయ్య గత పది సంవత్సరాలుగా గ్రామాన్ని ఎంతో పరిశుభ్రంగా, డ్రైనేజీలు ఉంచడంలో కీలక పాత్ర వహించిన వారిని ఇలా ఎప్పుడూ సన్మానించలేదని వారు చాలా సంతోషంగా తెలియజేశారు. మరియు గ్రామంలోని మిషన్ భగీరథ నీరు ఇంటింటికి వచ్చేలా ప్రొద్దున నుంచి సాయంకాలం వరకు తిరుగుతూ తన సహజమైన శైలిలో వృత్తిని గ్రామానికి సేవ చేస్తూ ఉన్న రాగుట్ల నర్సయ్య ని సన్మానించడంతో ఆయన చాలా సంతోషంతో సర్పంచికి పాలకవర్గానికి హెల్త్ డిపార్ట్మెంట్ వారికి తన చాలా ధన్యవాదాలు తెలియజేశారు. కారాబర్ అశోక్ గ్రామపంచాయతీ అభివృద్ధిలో తన వృత్తిని గ్రామాన్ని ఎంతో కృషి చేస్తూ ఉన్న నన్ను ఇలా సన్మానించడం చాలా సంతోషంగా ఉందని సర్పంచ్ మహేందర్ అండ్ పాలకవర్గానికి సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బద్ధం మహేందర్ రెడ్డి ఉప సర్పంచ్ గంగ పోశయ్య, వార్డ్ మెంబర్లు హెల్త్ డిపార్ట్మెంట్ అండ్ గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.

# కనపర్తి లో పారిశుద్ధ కార్మికులకు ఘనంగా సన్మానించిన సర్పంచ్ మహాకళ ఉమా శ్యాంసుందర్ రెడ్డి



**వీణవంక మార్చ్15 (జనంసాక్షి)**
వీణవంక మండలంలోని కనపర్తి గ్రామంలో 99 రోజుల ప్రణాళికలో భాగంగా సర్పంచ్ మహా కల ఉమ- శ్యాంసుందర్ రెడ్డి,ఉప సర్పంచ్ పర్లపెల్లి బొందయ్య,వార్డు సభ్యుడు పర్లపెల్లి తిరుపతి,మాజీ సర్పంచ్ ప్రకాష్,ఆధ్వర్యంలో పారిశుధ్య కార్మికులను ఘనంగా శాలువాలతో సన్మానించారు వారికి అవసరమైన వస్తువులను అందజేశారు.

# ములసాల గ్రామంలో" సితార"హాస్పిటల్ వారి ఉచిత వైద్య శిబిరం

**పెద్దపల్లి,మార్చి 15(జనంసాక్షి) :**
పెద్దపల్లి మండలం మూలసాల గ్రామంలో ఆదివారం కరీంనగర్ వారి సితార హాస్పిటల్ నిర్వాహకులు గ్రామ సర్పంచ్ జూపాక శ్వేత వెంకటేష్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. వైద్యులు గ్రామ ప్రజలకు బిపి, షుగర్, చూసి వివిధ రక్త పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏదైనా సమస్య ఉంటే కరీంనగర్ లోని తమ హాస్పిటల్ కు వచ్చి చికిత్స చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా సర్పంచ్ శ్వేత మాట్లాడుతూ సితార హాస్పిటల్ వారు గ్రామానికి వచ్చి చికిత్స అందించడం సంతోషంగా ఉందని హాస్పిటల్ నిర్వాహకులకు, డాక్టర్లకు, సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కేశవేణి అశోక్, పాలకవర్గం, పారిశుద్ధ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# జానకీబాయి యూత్ ఆధ్వర్యంలో మినీ వాటర్ ట్యాంకు ప్రారంభం

**ఎడపల్లి, మార్చి 15 ( జనంసాక్షి ) :**
ఎడపల్లి మండలం జానకంపేట గ్రామంలో మహాలక్ష్మి ఆలయం వద్ద జానకిబాయి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం మినీ వాటర్ ట్యాంకును ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, అనురాధ కిషన్ గౌడ్, ఉపసర్పంచ్ నీలం కృష్ణ, వార్డు మెంబర్లు, ఆకారం సాయిలు, మురళి, క్రాంతి, గ్రామ పెద్దలు కిషన్ గౌడ్, చిక్కెల లక్ష్మణ్, మిద్దె చిన్నయ్య, ఉప్పు సురేష్, సత్యనారాయణ, రాజగౌడ్, సుదర్శన్, గంగాప్రసాద్ యాదవ్, యూత్ సభ్యులు కరుణాకర్, మహేశ్, మజీద్, పోశెట్టి, రాజలింగం, బి.సురేష్, భాస్కర్, పవన్, మురళి,ఆవేస్ పాల్గొన్నారు.



# ప్రజాపాలనలో పంచాయితీ సిబ్బందికి హెల్త్ క్యాంపు

**బోధన్, మార్చి 15 ( జనంసాక్షి ) :**
ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక (99 డేస్) కార్యక్రమంలో భాగంగా ఆదివారం గ్రామపంచాయతీలలో పనిచేస్తున్న సిబ్బందికి హెల్త్ క్యాంప్ కార్యక్రమం నిర్వహించి మెడికల్ చెకప్స్ చేయించారు. అనంతరం వారికి సానిటరీ కిట్ ఇవ్వడంతో పాటు వారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్, హుంస సర్పంచ్ శివకుమార్, కార్యదర్శి శ్రీనివాస్, గ్రామ పంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

